నిప్పూ-నీరూ!

వి.వి.ఎస్.బి.కుటుంబరావు

ఈరమ్మంటే ఈసురోమంటూ ఉండదు!

"ఎందుకొచ్చిన బతుకు నేవుడో?" అంటూ ఉండదు!

"ఈ వయసంతా నాది!" అన్నట్లు పెటపెటలాడి పోతుంది

"ఈ సొగసంతా నాది!' అన్నట్లు తళ తళలాడి పోతుంది.

ఈరమ్మకు సరిగ్గా పద్దెనిమిదేళ్ళు. ఖర్మ కాలి పని మనిషిగా ఉంది గానీ-

కాలం లిపొసే హీరోయిను కావలసిన లక్షణాలన్నీ ఉన్నాయి ఇళ్ళల్లో పని చేసి ఈరమ్మ పొద్దుటి పూట ఇంటికి తిరిగొస్తుంటే-

కాళ్లకు పెట్టుకున్న కడియాలు లయ బద్ధంగా చప్పుడు చేస్తుంటే... ఆ చప్పుడు దానొంక తిరిసేట్లు చూసే కుర్రకారు గుండెల్లో వినపడుతుంది!

దాని నంపులు కళ్లకు విందు చేస్తుంటె.' ఆ నంపుల సొంపులు మనసు మట్టెక్కిస్తాయి!

కుర్రకారే కాదు - నడికారు- కూడా... ఆఖరుకు మూలనున్న ముసలయ్య గూడా...! ఈరమ్మ అందం చూసి... లొట్టలెయ్యాల్సిందే!

అయితే ఈరమ్మంటే నిప్పు! దాన్ని ముట్టుకోవాలంటే... అది పెద్ద తప్పు!

ముండుకొస్తుంది ముప్పు!!

వీధివాకిలి ఊడుస్తుంటే...

వంగున్న దాని అందం చూసి పిచ్చెక్కిన ఓ పోకిరి కుర్రాడు...

ఏదో ఓ కొంటె మాటంటే...!

చీపురు పెట్టి వాడి వళ్లు మాలీసుచేసింది ఈరమ్మ!

కళ్ళాపు జల్లుతుంటే..

కళ్ళింతజేసుకుని దానిముందు అందాలు చూస్తూ...ఏదురింటి నడివయసు రసికుడు.. పళ్ళికిలిస్తూ...!

"ఈరమ్మా! ఏడెక్కిపోతోందే నిన్ను జాత్తంటె..!" అన్నాడు.

"సచ్చినోడా! సల్లబరుత్తానుండరా!" అంటూ...కడివెడు కళ్ళాపు నీళ్ళూ వాడి నెత్తినపోసింది! తెల్లవారు ఝామున.....

తనే అంట్లు వెయ్యటం అలవాటున్న భార్యా విధేయుడొకడు...! గిన్నెలేస్తూ... నున్నగా ఉన్నదాని బుగ్గలు నిమరాడు.చెయ్యట్టుకుని.. "నూతి వక్కకెడదాం పద..! మా [illegible] నిద్రపోతోంది.. అంతాచీకటి.!...అద [illegible] అయిదురూపాయలు!" అన్నాడు.

అంతే..! ఈరమ్మా "నాసెయ్యి బలేగా అట్టుకున్నావు బాబు! ఏదీ నాసెయ్యెదిలి.. నీసెయ్యి సూపు!" అంది.

అయిసయిపోయి అలాగే చేశాడా మహాను భావుడు.!

"కాదు! వినక్కి తిప్పు! నీఏల్ల అందం సూడాలి!" అంది కరగి పోయాడు పరమ పురుషుడు.!

చిప్ప గరిటె పెట్టి బలంగా ఒక్కటుచ్చుకుంది. అంతే యింట్లోకి పరిగెట్టాడు.

వాచి పోయిన చెయ్యిచూపి. తెల్లవారు ఝామున ఊర్మిళలా ని దపోయే భార్య అడిగితే. వాలీబాల్‌లో బెణికిందని చెప్పుకున్నా నమ్మలేదామె!

నమ్మినట్లు నటించి సంతోషించిందామె.. అంతే...

దాని క్కారణం... !ఈరమ్మ...తనఘన కార్యం... ఎదురింటావిడకు చెప్పటం...ఆమె ఈమెకు పూటలు మొయ్యటం గూడా

నిప్పూ -నీరూ !

అయిపోయింది అప్పటికి.!!

మరో యింట్లో ...!

మనక చీకట్లు విడిబోయే సమయంలో సమయంలో నూతిలో నుంచి బొక్కెనతో నీళ్ళు తోడుతోంది ఈరమ్మ. పెళ్ళాన్ని పుట్టింటికి పంపిన గృహస్థుకు బోలెడంత బాధ పుట్టుకొచ్చింది ఈరమ్మ మీద! "చేతులు నెప్పెట్టవూ ఈరీ" అంటూ

మీకు మీరే రుజువు చేసుకోండి

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే యితర డిటర్జెంట్ బిళ్ళ లేదా బార్‌కన్నా తెలుపు



"పోల్చి చూడగలిగిన ఉతికే పరీక్ష" చేసి చూడండి.

- ఒకే రకంగా మురికి పట్టిన రెండు బట్టల్ని తీసుకోండి.
- ఒకదాన్ని ఏదైనా డిటర్జెంట్ బిళ్ళతోనో లేదా బార్‌తోనో ఉతకండి.
- ఇప్పుడు మరో మురికి బట్టని సూపర్ రిన్‌తో ఉతకండి.
- ఫలితాన్ని పోల్చి చూడండి.తేడాని మీరు ప్రత్యక్షంగా చూపిది యిది— సూపర్ రిన్ మరింత తెల్లని తెలుపు వచ్చేలాగ మీ బట్టల్ని ఉతుకుతుంది. మరే యితర డిటర్జెంట్ బిళ్ళ లేదా బార్‌కన్న మరింత తెల్లగా...కారణం. సూపర్ రిన్‌లో మిగతా వాటికన్న తెలుపు చేసే పదార్థాలు ఎక్కువగా ఉన్నాయి గనక.

మరే యితర డిటర్జెంట్ బిళ్ళ లేదా బార్‌కన్నా మరింత తెలుపు చేసే శక్తి

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్ . RIN.23-203 TL

వచ్చి ఈరమ్మ వెనుకగా నిల్చుని తన శరీర మంతా సానుభూతిగా ఈరమ్మ వెనక భాగాని కాన్చి బొక్కెన లాగేందుకు తనూ సాయం చెయ్యబోయాడు.

బొక్కెన బయటికి లాగింతర్వాత ఆ చొంతాడు నాలుగు మడతలేసి యీరమ్మ అతని వళ్లంతా ఉతికేసి "వళ్లు నెప్పెట్టడూ పాపం ?" అంది.

ఆయన అరుపులకి ఇరుగు పొరుగు వాళ్లంతా ఇన్విటేషన్ లేకుండా వచ్చిన ప్రేక్షకులలా వచ్చిచూసి "ఈయనకిదేం రోగం ?" అనుకుని ఈరమ్మను "శభాష్ !" అనుకుని మెచ్చుకున్నారు.

ఎవరు ? మగవాళు కాదు !

ఆడవాళు ! ఎందుకో తెలుసా ?

అందమైన పని మనిషిని పెట్టుకుంటే? తమ భర్తలను తాము పట్టుకోలేమని నా లోజుల్లోనే దాన్ని తమ సవతిగా చేసేస్తారీ మగరాయిళ ని ధృడనమ్మకమున్న ఇల్లాళ్లంతా! అంతేగాదు ఏకగ్రీవంగా ఓ నిర్ణయాని కొచ్చారు.

ఈరమ్మను పని మనిషిగా పెట్టుకున్నా తమకేం చీకూ చింతా లేదనీ తమ మొగుళ్ల వీపు తాషామర్బా మోగించగలదనీ అందుకె వాళ్లకంత సంతోషం.

ఇంకెం ఇల్లాళ్లంతా తమ మొగుళ్ళను ఈరమ్మ కొదిలేశారు! నిశ్చింతగా తెల్లారు మూమున హాయిగా నిద్రపోసాగారు ! యధేచ్ఛగా పుట్టింటికి పోసాగారు...!

ఈరమ్మ గదులూడుస్తున్నపుడు.. తమ మొగుళ్ళు ఆ గదిలో ఉన్నా..! సి.ఐ.డీ పని చెయ్యటం మానేసారు.!

దానిక్కారణమల్లా ఒక్కటే!

ఈరమ్మ నిప్పు !

ఈరమ్మ అగ్ని !

ఈరమ్మ సీతామ్మనారులాంటిది.!

ఈరమ్మ కనక దుర్మమ్మలాంటిది.!

రసికుల పాలిటి రాక్షసి.!!

అయితే.. ఈరమ్మవిషయంలో కొద్దాం!

ఆమె మనసు పరిశీలిద్దాం.

ఎందుకంటే.. ఎంతనిప్పయినా..

ఈరమ్మా మనిషేగా..? !

"నిప్పు! నిప్పు! అని మహిళా మణులు ప్రశంసలు చేసేసరికి... ఈరమ్మలో ఏదో "యిది" పుట్టుకొచ్చింది...!

ఆ "యిది" ఇంతై..!అంతై..!అంతంతై కూర్చుంది !

దాన్ని అందంగా "అహం !" అంటారు. విజ్ఞులు. మామూలుగా "గర్వం" అంటారు అజ్ఞులు.

"నామీద సెయ్యివెయ్యమను దమ్ము! యింటే.."

ఏమగ సచ్చినోడి కుంది– ? అనుకుంది ఈరమ్మ . గర్వంగా...!సగర్వంగా..! కాని ఒకందుకు ఈరమ్మకు బాధగా ఉంది

"నిప్పుముద్ద !" అని తెలిసిన తర్వాత. ఏమగాడు ఈరమ్మతో కొంటె మాటలు మాట్లాట్టానికి, చిలిపి చేష్టలు చెయ్యటానికి...ముందుకు రావటంలేదు...మగవాణ్ణి ఏడిపించే ప్రవృత్తి అనాదిగా ఆడదానికున్నదేమో...? ఈరమ్మా ఆ అంశేగా?!

ఈరమ్మకు జీవితం యాంతికంగా... మన భాషలో 'ఫిల్' లేకుండా నడవటం ఏం బాగాలేదు కనీసం ఒక్క మగవాడినన్నా ఏడిపించాలి! కవ్వించి... రెచ్చగొట్టి.. బుద్ధి చెప్పాలి! తను పకా పకా నవ్వాలి! అప్పుడు తనకు సంతోషం. ఇదీ ఇప్పటి ఈరమ్మ మనస్తత్వం.

అందుకని...

ఓ బుద్ధావతారం లాంటి శాల్తీని ఎన్నుకుంది! అతని పేరు కామేశం. అతనెప్పుడూ కామ్‌గా ఉంటాడు. అందుకనేనేమో? అతని పేరు కామ్ ఈశం! కామేశం! పర స్త్రీల యెడల ప్రవరాఖ్యుడి లాంటి కామేశం అంటే... అతన భార్యకి అమితగౌరవం.

ఆమె హఠాత్తుగా పుట్టింటి కెళ్లాలి సొచ్చినా... ఏమీ విచారపడలేదు.

పైగా

ఈరమ్మలో మరీమరీ చెప్పి వెళ్లింది. మీ అయ్యగారికి నోట్లో నాలుకలేదు .! టైముకు కావలసిన వేడినిళ్లూ అని చూడు...! గదులన్నీ చిందరవందర చేసారు. ఊడ్చి అద్దంలా ఉంచు! నేనులేని లోటు కనిపించరాదు' అని

ఈరమ్మకేమో చిలిపి మనస్సు ఏమో బోధించింది.

ఇల్లాలు వెళ్ళిపోయింది టెంపరరీగా.

"బాబుగారూ..."

"ఊఁ!"

"నన్నందరూ నిప్పంటరు గందా. ఎందుకని?"

"ఏమో ఈరమ్మా?"

"అత్తంతే నానూరుకోను! నాసెయ్యట్టుకుని సూసి సెప్పండి!" అంది ఈరమ్మ గది ఊడ్చే చీపురవతల పారేసి

"అమ్మబాబోయ్ ! నిప్పుకాలుతుంది!"

ఎగిరి గంతేశాడు కామేశం

ఎంత బతిమాలినా ఈరమ్మ చెయ్యిపట్టుకోలేదు సర్లెమ్మని అప్పటికి ఊరుకుంది ఈరమ్మ.

గది ఊడిచి వెళ్ళిపోయింది.

కాని పట్టుదల పెరిగింది.

"ఏటి ? పేద్ద శాన తనం సోతండు!

కాతంత సెయ్యట్టుకుంటే కరిగిపోతదా!"

అనుకుంది - అహం దెబ్బతింది.

ఆలోచించిది . ఆలోచించింది.!

ఆమె బుర్రలో ఏదో తళుక్కుమంది.

మరునటిరోజు వచ్చింది కామేశం ఇంటికి తెల్లవారుఝాము నాల్గుగంటలు! చిక్కని చీకట్లు.!!

దానికి తోడు ఈరమ్మ వచ్చిన అయిదు నిముషాలకు జోరున వాన పట్టుకుంది.

స్వంతంగా వంట వండుకునే కామేశం– గిన్నెలెయ్యబోతున్నాడు

"వానలో ఎలా తోమ మంతారు?" అంది.

"మరేం చేస్తావు?' కామేశం అమాయకంగా అడిగాడు.



నిప్పూ- నీరూ !

చిలిపితనం రెచ్చగొట్టింది ఈరమ్మను. అవకాశం పంతం నెరవేర్చుకోమంది.

"ఏం ఫరవాలేదు నిప్పు! తను నిప్పు!" మనసు భరవసా ఇచ్చింది.

"మీ ఈపు తోముతాను!" అంది ఈరమ్మ కిలకిల నవ్వుతూ.

"బాబోయ్! నువ్వు నిప్పు నా నీపు కాలిపోతుంది" బిక్కమొహం పెట్టాడు కామేశం.

అంతటితో ఊరుకోలేదతను. భయపడ్డ పిల్లవాడిలా ...

"నిజంగా తోముతావా? నాకు భయం!" బెడ్‌రూంలోకి పరుగెట్టాడు.

అంతకంతకూ పెరుగుతున్న పట్టుదల ఈరమ్మలో... నిప్పులాంటి మనిషి ఈరమ్మలో ...

"నిన్నియాల వదిలిపెట్టను! ఈపు తోమాల్సిందే!"

"కాలిపోతే ... మా ఆనిడ ఏడవదూ?" భయంగా ప్రశ్నించాడు.

ఈరమ్మకు అతన్ని ఇంకా ఏడిపించాలని పించింది.

మెత్తనమ్మను చూస్తే వత్త బుద్ధయ్యిందట!

"ఈపు తోమితేనే కాలుతుందంతావు .. మరి...! ఇంకా ఏమిటి బాబూ?"

వణికిపోతున్నాడు కామేశం.

"వల్లంతా తోమితే ఏమవుతావూ అంది?" పకపక నవ్వింది.

"అయ్య బాబోయ్! మాడి బొగ్గయి పోతాను!" అమాంతం మంచం మీద ముడుచుకుపోయాడు.

"అదీ చూతాను!" అంది ఈరమ్మ-

పట్టుదల ఆమెలో పిచ్చి ఆవేశం రెచ్చ గొట్టింది.

అమాంతం కామేశం మంచంమీద కురికింది పులిలా ఆడ పులిలా...!

ముడుచుకుపడుకున్న అతన్ని ఇటు దొర్లించింది బలంగా ..

"ఏదీ కాలిపోతానన్నావే! ఇప్పుడు సెప్పు!" అంది అతనమాయకుడనే ఇంకా ఈరమ్మ విశ్వాసం!

కాని అది క్షణాలలో మాయమయింది.

తారుమారయింది.

"ఈరమ్మా!' అన్నాడు కామేశం.

విషపునవ్వు నవ్వాడు కామేశం.

"ఇప్పటికి నా పంజాలో చిక్కావు!"

బలంగా కౌగిలి బిగించాడు.

"నీ గర్వం నేనణుస్తాను చూడు!"

ముఖంమీదపడి ఉక్కిరి బిక్కిరి చేశాడు. నిర్ఘాంతపోయింది. ఈరమ్మకు ఊపిరి సలపటంలేదు.

గొంతు పెగల్చుకుని "బాబుగోరూ! నన్ను పాడుసెయ్యకు... ఏదో సెతురాడాను!" అంది.

అయినా ఏం లాభంలేకపోయింది.

కామేశం తన పేరును సార్థక పరుచుకున్నాడు అయిదు నిముషాల్లో... నిప్పు నీరైపోయింది.

నిప్పులాంటి మనిషి ఈరమ్మ శీలం ... కాలి బూడిద అయిపోయింది.

"కణకణలాడే నిప్పుగూడా నీటికిలోకువే!" అన్న సత్యం తెలుసుకున్న ఈరమ్మ భోరుమంది. కాని అప్పటికి ఆమె జీవితం ముక్కలయింది.

ఒక్కసారిగా ఈరమ్మలో మాయమయిన ఉత్సాహానిక్కారణం... ఏమిటో? ఆ పేట ఇల్లాళ్ల కర్ధంకాలేదు!!

నెల రోజులయింది. ఈరమ్మ పనిలోకి రావటం మానేసింది...వో రోజు తెల్లారేసరికి ఈరమ్మ యింటలేదన్నవార్త గుప్పుమంది. అంతా వెతికారు - పూరవతల చెరువులో ఈరమ్మ భౌతికకాయంమాత్రందొరికింది.

40 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు
రెలండ్ కోరిజిస్టర్డు ఆసుపత్రి
గాలిగూడ నయబస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ఫైవేట్) లిమిటెడ్
మదరాసు.17

Learn ADMISSION OPEN
RADIO
AT HOME (ENGLISH, KANNADA & TAMIL MEDIUM)
Short term Course in Radio Engg. Duration 8 months
Transistor Course duration 3 months
American Method of Postal Tuition
Every one has to assemble a radio and IREE supplies Radio Kit, Transistor Kit. Text books, Tools, Printed notes etc., with clear instruction charts. For further details, prospectus, application forms write to Principal, IREE, Southend Road, Bangalore-4 with Re. 1/- M. O. or postal stamps.
Principal K. L. V. Iyer.

KANTA CHAP
యువతరాన్ని ఉత్తేజపరచుగల
మృదువైన 100% పాలియస్టార్ షర్టింగ్స్
టెక్స్‌రైజ్‌డ్ షుటింగ్స్ మరియు చీరలు
సరిక్రొత డిజైన్లకు దయచేయండి.
బొంబై డయింగ్ షోరూమ్
శ్రీ లక్ష్మి
(శ్రీ లక్ష్మి క్లాత్ స్టోర్సు బిల్డింగ్ పైన) కొత్తగూడెం. (B.A.P)